తాగునీటి సమస్య లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సుబ్రహ్మణ్యం

కులకచర్ల, అక్టోబర్ 8 : గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెండవ రోజు నీరు సరఫరా చేసే కార్మికులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ఎవ్వరు కూడా తాగునీటి సమస్య ఎదుర్కొనకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. బోర్ల ద్వారా నీటిని వృధా చేయకుండా సమయానుకూలంగా నీరు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలుపాల్గొన్నారు.

అమ్మానాన్న ఫౌండేషన్ ఔదార్యం..

కొడంగల్, అక్టోబర్ 8 : దసరా పండుగను పురస్కరించుకొని అనాథ, దివ్యాంగుల చిన్నారులకు మేమున్నాం అంటూ అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులు నిత్యావసర సరుకులను అందించారు. మంగళవారం రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు రవీందర్‌గౌడ్ టీవీవీ నాయకులు గోపాల్, నవీన ఆదర్శ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్‌రాజ్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ బాధితుడికి అందజేత

కొడంగల్, అక్టోబర్ 8: మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన శేఖర్ తన మొబైల్ ఫోన్ అపహరణకు గురైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ సత్యనారాయణ సీఈఐఆర్ యాప్ ద్వారా సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి మంగళవారం బాధితుడికి అందజేశారు.

లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

దోమ, అక్టోబర్ 8 : ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాలేపల్లి, ఖమ్మంనాచారం, మల్లేపల్లి తదితర గ్రామాల్లో మహిళలకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదవరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, యువనాయకులు శాంతకుమార్, యాదయ్యగౌడ్, రామలునాయక్, రాజూనాయక్, ఈడిగి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత

మర్పల్లి, అక్టోబర్ 8: రోడ్డుపై ఏర్పడిన గుంతలను డస్టుతో పూడ్చివేసినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మంగళవారం తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయమై ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించామని, ఇజ్రాచిట్టంపల్లి నుంచి తీమ్మాపూర్, రావులపల్లి రోడ్డుపై ఉన్న గుంతలను తన సొంత నిధులు రూ.50వేలతో డస్టు తెప్పించి గుంతలను పూడ్చివేసినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా స్థానికులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు

డీబీఎస్‌యూ మండల నూతన కార్యవర్గం

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

బొంరాస్‌పేట, అక్టోబర్ 8 : దళిత బహుజన శ్రామిక యూనియన్ బొంరాస్‌పేట మండల కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్రోళ్ల చెన్నప్ప(ఏర్పుమళ్ల), ఉపాధ్యక్షుడిగా కాయలి నర్సమ్మ(బురాన్‌పూర్), ప్రధాన కార్యదర్శిగా మొగులమ్మ(మెట్లకుంట), కార్యదర్శిగా బంద్యయ్య(చౌదర్‌పల్లి), కోశాధికారిగా శ్రీనివాస్(బురాన్‌పూర్), సలహాదారులుగా నర్సమ్మతో పాటు 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ నెల 27న కొడంగల్‌లో జరిగే డీబీఎస్‌యూ జిల్లా మహా సభల కరపత్రాలను జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు, దుద్యాల మండల ఇన్‌చార్జి వెంకటయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

మెరుగైన సేవలు అందించాలి

జిల్లా ఆస్పత్రి ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, అక్టోబర్ 8: సర్కార్ దవాఖానలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అందుకు తగ్గట్లు వైద్యులు కూడా ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో విధులు నిర్వహించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా దవాఖానలోని మాతా శిశు ఆస్పత్రిని సందర్శించి, వైద్యులు, రోగులతో మాట్లాడారు. ఆస్పత్రిలో కావాల్సిన సదు పాయాలతో పాటు ప్రత్యేక బస్‌స్టాప్, పరిశుభ్రత తదితర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనో హర్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరులోని జిల్లా ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో మార్చుటకు కావాల్సిన నిధులు తీసుకువస్తామన్నారు. వైద్య పరికరాలతో పాటు ఎల్లప్పుడు ప్రజలకు కావాల్సిన మందులు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో రక్షణ వ్యవ స్థతో పాటు బస్‌స్టాప్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోగులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వైద్యులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజలు, నేతలు వైద్యులను ఎక్కడా ఇబ్బందులకు గురి చేయకుండా దేవుళ్లలా చూడాలని సూచించారు. కాయకల్ప అవార్డు సాధించుటకు కృషి చేసిన వైద్య సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు, నేతలు, వైద్యులు పాల్గొన్నారు

మాతా శిశు ఆస్పత్రి పరిశీలనలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సీఎం సహాయ నిధి పేదలకు వరం

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్, యాలాల మండల పరిధిలోని 45 మంది లబ్ధిదారులకు రూ. 14 లక్షల విలువగల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తాండూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి యుద్ధ ప్రతిపాదికన పనులు చేపడుతామన్నారు. అర్హులై ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నేతలు తదితరులున్నారు.

యువతిపై అసభ్య ప్రవర్తన..
నిందితుడిపై కేసునమోదు

కులకచర్ల, అక్టోబర్ 8: యువతిపై అసభ్యంగా వ్యవహరించిన వ్యక్తిపై కేసుమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామానికి చెందిన పశువులు కాస్తున్న రఘు అనే యువకుడు అదే గ్రామానికి చెందిన యువతి పై అసభ్యంగా ప్రవర్తించాడని, విషయాన్ని యువతి కుటుంబసభ్యులకు తెలియజేయడంతో మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. యువతి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు రఘుపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

నాటుసారా పట్టివేత..
ముగ్గురి బైండోవర్

పెద్దేముల్,అక్టోబర్ 8: నాటుసారా తయారు చేయడం, విక్రయించ డం, అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని పెద్దేముల్ మండల తహసీల్దార్ కె.కిషన్ అన్నారు. మంగళవారం ఎక్సైజ్ పోలీసులు నాటుసారాను అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. వికారాబాద్ జిల్లా డీపీఈవో విజయ భాస్కర్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నెల 7న తాండూరు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో తాండూరు టీం రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా నెల్లిగడ్డ తండా నుంచి కోకట్ తండా వైపునకు ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై అనుమానస్పదంగా వెళు తున్నారు. వారిని అడ్డగించి సోదాలు నిర్వహించగా వారి వద్ద ఉన్న బ్యాగులో రెండు ప్లాస్టిక్ బాటిళ్లు ఉండగా వాటిని పరిశీలించగా అందులో మూడు లీటర్ల నాటుసారా పట్టుబడింది. అందులో ఇద్దరు వ్యక్తులు కేతా వత్ రాజేశ్, సురేశ్‌లను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి మొత్తం ముగ్గురిని మంగళవారం తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు రవికుమార్, నిజాముద్దీన్, భీమయ్య, కిశోర్, మహేశ్, సతీష్, డీటీఎఫ్ సిబ్బంది విష్ణు, హనుమంతు, వి.కృష్ణ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి
ఆర్థిక సాయం

కులకచర్ల, అక్టోబర్ 8 : కులకచర్ల మండల పరిధిలోని పీఏసీఎస్ సభ్యుడు దాసరి లక్ష్మయ్య మృతి చెందడంతో వారి అంత్య క్రియలకు పీఏసీఎస్ ద్వారా పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అదేశాల మేరకు సీఈవో బక్కారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు 9వేలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. పీఏసీఎస్ సభ్యులు ఎవ్వరు మృతి చెందిన వారి అంత్యక్రియలకు సోసైటీ ఆద్వర్యంలో 9వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండయ్య, రాములు, దాసరి లాలయ్య, కుక్కల శ్రీనివాస్, హాస్టల్ రాములు, హన్మయ్య, ఈడ్గి శ్రీనివాస్, సోసైటీ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

కులకచర్ల, అక్టోబర్ 8 : కులకచర్ల మండల కేంద్రంలో మంగళవారం 2003 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను నెవరువేసుకున్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్రకమిటిలో పలువురికి చోటు

పెద్దేముల్ : పీఆర్‌టీయూ సమావేశాల్లో పాల్గొన్న పెద్దేముల్ మండల నేతలు..

పరిగి, అక్టోబర్ 8 : పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కమిటీలో పరిగి మండలానికి చెందిన పలువురికి చోటు లభించింది. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా సి.రామాంజనేయులు, ఎస్.వెంకటయ్య, పి.మధు సూదన్, ఉపాధ్యక్షులుగా సి.నర్సింలుగౌడ్, బి.శ్రీనివాస్, కార్యదర్శులుగా ప్రకాష్, సి.రాములు, జి.కిష్టయ్య, రాజశేఖర్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీలో ఎన్నికైన వారికి జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్, పరిగి మండల అధ్యక్ష, కార్యదర్శులు బుగ్గయ్య, రాకేష్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దేముల్: పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో పెద్దేముల్ మండలం నుండి 5 మందికి పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కిందని పెద్దేముల్ మండల పీఆర్‌టీయూ శాఖ అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ తెలిపారు. అందులో పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ద్యావరి నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోపాల్, రాష్ట్ర కార్యదర్శులుగా ఆనంద్ కుమార్, గోట్యానాయక్, రాష్ట్ర మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మి ఎన్నికయ్యారన్నారు. అదే విధంగా వికారాబాద్ జిల్లా పీఆర్‌టీయూ ఉపాధ్యక్షులుగా రవికాంత్‌రెడ్డి, శంకర్, కార్యదర్శులుగా అశోక్,ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, జిల్లా మహిళా కార్యదర్శిగా సాదియా అహ్మాది ఎన్నికయ్యారన్నారు. నూతనంగా ఎన్నికైన వారందరికీ పీఆర్‌టీయు పెద్దేముల్ మండల అధ్యక్షుడు పోల నవీన్ కుమార్, కార్యదర్శి వెంకట్ రెడ్డి అభినందనలు తెలిపారు.

గ్రీన్ ఫార్మా కాదు ఇండస్ట్రియల్ కారిడార్..

విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట, అక్టోబర్ 8 : దుద్యాల మండలంలో వచ్చేది గ్రీన్ ఫార్మా కాదని ఇండస్ట్రియల్ కారిడార్ అని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంగళవారం బొంరాస్‌పేట మండలం తుంకి మెట్లలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీరాంరెడ్డి, బొంరాస్‌పేట, దుద్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహులుగౌడ్, శేఖర్ విలేకరులతో మాట్లాడారు. రైతులు అధైర్యపడవద్దని వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర చేస్తున్నారని, ఆయన యాత్రను అడ్డుకుంటామని నాయకులు తెలిపారు.

వికారాబాద్, అక్టోబర్ 8 : వికారాబాద్ ఆలంపల్లి శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో దసరా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం శ్రీ అనంతపద్మనాభస్వామి చంద్ర వాహనంపై ఊరేగారు. ఈ ఊరేగింపులో భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్ పాల్గొన్నారు.

కొడంగల్, అక్టోబర్ 8: దసరా ఉత్సవాల్లో భాగంగా జరుపుకొంటున్న బతుకమ్మ వేడుక వాడవాడల్లో ఘనంగా జరుపుకొంటున్నారు. మంగళవారం మండలంలోని హస్నాబాద్ గ్రామంలో చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మను సుందరంగా అలంకరించి కోటాలం ఆట పాటతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని చెరువులో నిమర్జనం చేశారు.

పరిగి, అక్టోబర్ 8: పరిగి పట్టణంలోని టీచర్స్‌కాలనీ శ్రీ అమృతాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రామసేన యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మంగళవారం శ్రీ మహాలక్ష్మీ అవతారంలో దర్శనమిచ్చారు. ఈ మేరకు భక్తులు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహా చండీ హోమం నిర్వహించారు. సంపత్ పంతులు ఆధ్వర్యంలో మహా చండీ హోమం జరిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వారాల రవీంద్ర, శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ గనికార్మిక సంఘం చైర్మన్‌గా పండరి

తాండూరు రూరల్, అక్టోబర్ 8: తాండూరు మండలం, మల్కాపూర్ గనికార్మిక సంఘం, లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం నూతన కార్యవర్గ పదవీ పత్రాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా నూతన కార్యవర్గ సభ్యులు అందుకున్నారు. మల్కాపూర్ గనికార్మిక సంఘం, లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం చైర్మన్‌గా ఎస్.పండరి, డైరెక్టర్లుగా జి.రాందాస్ ముదిరాజ్, జి.మల్లేశం, బోయిని నర్సింహులు, పి.మాలాన, కె.గోపాల్‌ను ఎంపిక చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. జీవో కాపీని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీను తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవాబుపేట,అక్టోబర్ 8 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ మంగళవారం తెలిపారు. నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గుబ్బడి ఫతేపూర్ గ్రామంలో ఆటో ట్రాలీలో అక్రమంగా ఐదు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఇద్దరు వ్యక్తులు తరలిస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందిందన్నారు. దీంతో జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు వారిని పట్టుకున్నారు. అనంతరం నిందితులను నవాబుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రత

తాండూరు రూరల్, అక్టోబర్ 8 : తాండూరు మండలం, వీరారెడ్డిపల్లి గ్రామంలోని వార్డుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని ట్రాక్టర్‌లో మంగళవారం తరలించారు. మురుగు కాలువలను శుభ్రం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

CHANGE OF NAME

★I, P SRINIVAS, S/o. Yadaiah, Occ: Govt. Employee, R/o. H.No. 4-97/2, MP Patel Guda, Ibrahimpatnam (M), RR Dist., TS. Changed My Name as "PATHURI SRINIVAS GOUD".
NT-338913

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

We are investigating the title in relation to the Schedule Property A and Schedule Property B, more fully described below:

Schedule Property A

All that land admeasuring Acres 2-19 Guntas comprising Acres 0-34 Guntas in Survey No. 121/A2, Acres 0-33 Guntas in Survey No. 121/AA2, Acres 0-32 Guntas in Survey No. 121/AA4, situated at Pothugal Village, Shabad Mandal, Ranga Reddy District bounded by: **North:** Road, **South:** Land belonging to Gopal Reddy, **East:** Land belonging to Sangi Sukkaiah, **West:** Land belonging to Srinivas Goud.

Schedule Property B

All that land admeasuring Acres 1-27 Guntas comprising Acres 0-33 Guntas in Survey No. 121/A and Acres 0-34 Guntas in Survey No. 121/AA, situated at Pothugal Village, Shabad Mandal, Ranga Reddy District bounded by: **North:** Road, **South:** Government Land, **East:** Land belonging to Chandra Sekhar, **West:** Land belonging to Sangi Sukkaiah.

If any person has any concern, claim, right, interest or whatsoever in respect of the above-mentioned property, they may put forth their objections with valid evidence within a period of 14 (Fourteen) days from the date of this publication, failing which it shall be presumed that there are no such claims, rights, titles, or interests and accordingly our client will proceed to conclude the transaction in its favour and any objections received thereafter will not be entertained whatsoever.

AKHIL JANARDHAN REDDY, PRANAV BHOGARAJU, Advocates
Office at: 3rd Floor, Iktara Building, Plot No. 10 & 11, Opp. Vellanki Foods, Kavuri Hills, Madhapur, Hyderabad-500 033,
+91 9885767577, +91 9849019444.

నేడు డీఎస్సీ 2024 అభ్యర్థులకు
నియామకపత్రాల పంపిణీ

వికారాబాద్, అక్టోబర్ 8 : జిల్లాలో ఈ నెల 5 వరకు జరిగిన 1:3 డీఎస్సీ – 2024 అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన అనంతరం 1:1 సెలెక్షన్ లిస్టు వికారాబాద్ డీఈవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించినట్లు జిల్లా విద్యాధికారి రేణుకాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారందరికీ నియామక పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 9న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సాయంత్రం 4 గంటలకు అందజేయనున్నారు. వికారాబాద్ జిల్లాలో నియోజకవర్గాలుగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాండూరు నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థులు తాండూరు జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌కు, వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులు వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్, కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థులు ఎంఆర్సీ కొడంగల్, పరిగి నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థులు మినీ స్టేడియం పరిగికి ఉదయం 9 గంటలకు ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి లైజన్ ఆఫీసర్లుగా బాబుసింగ్ ఎంఈఓ వికారాబాద్ వికారాబాద్ నియోజకవర్గం 9440583925, ఏం గోపాల్ ఎంఈవో పరిగి నియోజకవర్గం 944 1282993, కొడంగల్ నియోజకవర్గం రామ్ రెడ్డి ఎంఈవో కొడంగల్ 8328 112863 , అదే విధంగా వెంకటయ్య ఎంఈవో తాండూరు నియోజకవర్గం 95812 48866 లైజనింగ్ ఆఫీసర్ లుగా నియమిచినట్లు డీఈవో తెలిపారు. పూర్తి వివరాలకు లైజనింగ్ ఆఫీసర్లను సంప్రదించాలని సూచించారు.

లారీని ఢీకొట్టిన కారు

కుప్పగా మారిన కారు

పరిగి, అక్టోబర్ 8: ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఇరువురికి గాయాలైన సంఘటన పరిగి మండలం రంగాపూర్ వద్ద మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. రంగాపూర్ వద్ద లారీ ఆగి ఉండగా మంగళవారం ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్ నుంచి కర్నాటకలోని గుల్బర్గాకు వెళ్తున్న కారు వెనకాల నుంచి వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న గుల్బర్గాకు చెందిన దేవానంద్, యాద్‌గిర్‌కు చెందిన దేవరాజ్‌లకు గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. లారీ వెనుకభాగంలో కారు ఇరుక్కుపోవడంతో ఎస్ఐ సంతోష్‌కుమార్, పోలీసులు కారును తీయించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII ఆఫ్ 1951 క్రింద విలీనం చేయబడింది)
రంగారెడ్డి (వెస్ట్) శాఖ

స్వాధీనతా ప్రకటన
[చట్టం రూల్-8(1) క్రింద అనుబంధం IV]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్‌తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ. 96,66,000/- (తొంబై ఆరు లక్షల అరవై ఆరు వేల రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించడానికి ఆస్తి/స్యూరిటీ యజమానిని మరియు రుణగ్రహీత **M/s అల్-అజ్‌మత్ స్టోన్ క్రషర్ ఇండస్ట్రీ** వారిని కోరుతూ తేది **06-04-2024**న డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత/స్యూరిటీ సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **05 అక్టోబర్, 2024** తేదీన స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/ఆస్తి యజమాని మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు చేయవద్దని మరియు ఆస్తికి సంబంధించిన ఏవైనా లావాదేవీలు మొత్తం **రూ. 96,66,000/-** మరియు దానిపై వడ్డీ, ఖర్చులు మొదలగు వాటికి సంబంధించి **ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, రంగారెడ్డి (వెస్ట్) శాఖ** యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటాయని ముఖ్యంగా ఆస్తి యొక్క రుణగ్రహీత/స్యూరిటీ మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, తాండూరు మండలం, గౌతాపూర్ గ్రామం యొక్క సర్వే నం. 45 & 46 భాగంలో విస్తీర్ణం 1080 చ.గజాల ప్లాట్ నం.2లోని భూమి మరియు భవనాలపై ఫ్రీ హోల్డ్ ఆసక్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్రభుత్వ భూమి, దక్షిణం: 30 అడుగుల వెడల్పు గల ప్రతిపాదిత భూమి, తూర్పు: ప్లాట్ నం.1 మరియు పడమర: ప్లాట్ నెం. 3 & హై పోలిషింగ్ మెషిన్స్.

తేది: 05-10-2024.
ప్రదేశ్: హైదరాబాద్.
అధీకృత అధికారి,
ఆంధ్రప్రదే